

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
12-03-2025


# 'కాంగ్రెస్'కు సేవాదళ్ వెన్నెముకలాంటిది

## సేవాదళ్ కర్తవ్యం కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకోవడం : టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :





అనుబంధ సంఘాలలో కాంగ్రెస్ సేవాదళ్ చాలా అద్భుతంగా పనిచేస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యనిర్వాహక సమావేశంలో ఆయన పాల్గొని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు అయూబ్ ఖాన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక లాంటిదన్నారు. సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలు అద్భుతమని ప్రశంసించారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సేవాదళ్ కార్యకర్తలు గ్రామాలలో కీలక పాత్ర పోషించారని పార్టీ కోసం కష్టపడే వారిని కాంగ్రెస్ ఎప్పుడూ గుర్తిస్తుందని తెలిపారు. ప్రతి సేవాదళ్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకోవాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో సేవాదళ్ జిల్లాల వారీగా నిర్మాణం జరుగుతుందని కాంగ్రెస్ సేవాదళ్‌ను బూత్ స్థాయి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ నిర్మాణంలో కీలకంగా పనిచేస్తున్న కొంతమందికి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ డైరెక్టర్లుగా అవకాశం కల్పిస్తామన్నారు. అందుకోసం పాత కొత్త వారిని కలుపుకొని కొన్ని పేర్లు ఇవ్వాల్సిందిగా కాంగ్రెస్ సేవదళ్ రాష్ట్ర అధ్య క్షునికి వారు సూచించారు. సేవాదళ్ జనసేవలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజలకు అందేలా చూడాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమారిని తరిమికొట్టాలని రాష్ట్రానికి డ్రగ్స్ ను పరిచయం చేసింది కేటీఆర్ అని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానిస్తూ చేస్తున్న కుట్రలను సేవాదళ్ కార్యకర్తలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని కోరారు. త్వరలో జరగబోయే నామినేటెడ్ విస్తరణలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు కార్పొరేషన్ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ మాట్లాడుతూ సేవాదళ్ కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిల పనిచేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో మండల కమిటీలు, బ్లాక్ కమిటీలు, నియోజవర్గ స్థాయి కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేశామని త్వరలో గ్రామాలలో బూత్ కమిటీల వరకు సేవాదళ్ కార్యక్రమాలను విస్తరిస్తా మన్నారు. జనసేవలో భాగంగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కాంగ్రెస్ సేవాదళ్ నాయకులకు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, వాజిద్ మెహక్, ప్రధాన కార్యదర్శులు రేణు కుమార్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వాజిద్ పాషా, రాష్ట్ర కార్యదర్శులు దయాకర్, బండి సురేందర్, సంపత్ కుమార్, పిట్టల బాలరాజ్, ప్రకాష్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సాగర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సామల రవీందర్, ప్రభాకర్ రెడ్డి, మరియు నియోజవర్గ స్థాయి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సర్కారును చీల్చి చెండాడుదాం

మొదటి పేజీ తరువాయి)..

సమయానికి ముందే సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, వేస్తున్న నిందలను బలంగా తిప్పికొట్టాలని చెప్పారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజా సమస్యల మీద ఉభయసభల్లో ప్రతిభావంతంగా పోరాడేందుకు, సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు వీలుగా డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. సమావేశంలో పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో రైలు హైజాక్

మొదటి పేజీ తరువాయి)..

ప్రయాణికులను బందీలుగా చేసినట్లు తెలిపారు. ట్రైన్ హైజాక్‌కు అడ్డుకునేందుకు యత్నించిన సైనికుల్లో కొందరిని కాల్చి చంపినట్లు స్థానికి వార్త సంస్థలు వెల్లడిస్తున్నాయి. కాల్పుల్లో ట్రైన్ డ్రైవర్ గాయపడ్డారు. వెంటనే పాకిస్తాన్ ప్రభు త్వం అదనపుసైనిక బలగాలను, సహాయ బృం దాలను హుటాహుటిన ఘటనా స్థలికి పంపిం ది. తీవ్రవాదులను మట్టుపెట్టి ప్రయాణికులు అందరినీ రక్షస్తామని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. పాకిస్తానీ ఆర్మీ చేసిన దాడిని తిప్పికొట్టామని, 182 మందిని బందీలుగా పట్టుకున్నామ ని బిఎల్ ఏ ప్రకటించింది. పాక్ సైన్యం వైమానికదాడులు ఆపకపోతే, మొత్తం బందీలందరినీ చంపివేస్తామని హెచ్చరించింది. ఏదైనా సైనిక చర్యకు పూనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏదైనా జరగరానిది జరిగితే బందీలను హతమార్చుతామని, దీనికి పాక్ ప్రభుత్వానిదే బాధ్యత అని బిఎల్ఏ ప్రకటించింది.

# అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు కృషి చేయాలి

- మానవ అక్రమణరవాణా అంశంపై అవగాహన కల్పించాలి
- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి

హనుమకొండ,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యాదేవి అన్నారు. మంగళవారం హనుమకొండ డిఆర్డిఏ సమావేశ మందిరంలో మండల స్థాయి సిబ్బంది (సీసీ, ఏపిఎం) లకు మానవ అక్రమ రవాణా అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా మూలాలను గుర్తించడం, ఇట్టి అంశాలపై ప్రతి కుటుంబ పరంగా ప్రతి సంఘం పరంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా నిర్మూలించవచ్చని, మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ, అవయవ దోపిడి, శ్రామిక దోపిడీ, డ్రగ్స్ రవాణా లాంటి అసాంఘిక కార్యక్రమాలపై తరచూ ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా మండల స్థాయి సిబ్బంది సీసీలు, ఏపీఎం లతోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు పిలుపునిచ్చారు. శిక్షణలో ట్రేనర్స్ ముఖ్య ఈశ్వర్, కిరణ్, కృష్ణమూర్తిలు మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, మొదలగు అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారులు మునిగాల దయాకర్, భవాని, అనిత, సరిత వివిధ మండలాల ఏపీఎంలు వేణు, సురేష్, మహేందర్, సీసీలు గోలి కొమురయ్య, సుజాత, పద్మ, శారద, శ్రీలత, రమేష్, ఏకాంబరం, కట్టయ్య తదితరు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999